
ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 103
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 29-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## జయభేరి అక్షర తూటా



కాంగ్రెస్ లో కలవరం, అసమ్మతి నేతలతో ఆగ్రహం..
నిన్న మొన్న వచ్చిన వాళ్లకి టికెట్ వచ్చిందంటూ మండి పాటు

బీఆర్ఎస్ లో బతకలేం.. ఎదిరించి మాట్లాడలేం..
ప్రశ్నించే తత్వాన్ని పోగొట్టుకున్నాం...

బిజెపిలో కార్యకర్తగా పనిచేయలేం..
ఏమో.. బీసీ ముఖ్యమంత్రి నట...

గప్పుడు ఒకాయన దళిత ముఖ్యమంత్రి అన్నడు
ఇప్పుడు ఇంకొక ఆయన బీసీ ముఖ్యమంత్రి అంటున్నడు...
ఎవరేం మాట్లాడిన అధికారం కోసమే అన్నది నగ్నసత్యం...
తెలుసుకో ఓటర ఇదే జీవిత సత్యం...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్




... 2 లో

## గెలుపు ఓటములను యువతే శాసిస్తారు



జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 28

యువత.. దేశ నవ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేది వీరే. వారి ఆలోచనలు అందరికంటే మిన్నగా, స్పష్టంగా, ఆవేశంగా ఉంటాయి. పాలకులను ప్రశ్నించాలన్నా? వారితో పనులు చేయించాలన్నా ముందుండి నడిపించేది వారే! నమ్మిన వారిని అందలం ఎక్కిస్తారు. నమ్మని వారిని అధ:పాతాళానికి పడేస్తారు. పాలకులను ఎన్నుకునే విషయంలోను వారి ఆలోచనా ధోరణి ఇతరులతో పోలిస్తే ఎప్పుడూ ప్రత్యేకమే. తాజా ఓటర్ల జాబితా మేరకు రాష్ట్రంలో 1819 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 8.11 లక్షల మంది ఉన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు మధ్య వీరిలో 66 శాతం మంది కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఎంతో మంది నిరక్షరాస్యులు ఓటు హక్కు పొంద లేక పోయారు. అయితే ఈసారి ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఆలోచించింది. ఇంటి వద్ద కూర్చుని సెల్ఫోన్లో దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండి, ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా సీవిజిల్ మొబైల్ యాప్ను తీసుకొచ్చింది. అంతే కాకుండా ట్విటర్, ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్లలో విస్తృత ప్రచారం కల్పించింది. ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకున్న యువతీ, యువకులు పెద్ద ఎత్తున ఓటర్లుగా మారారు. వీటిలో ఎక్కువగా 3 వేల నుంచి 5 వేల ఓట్ల తేడా ఉన్నవే. కొన్నిచోట్ల గెలుపోటములను యువ ఓటర్లే శాసించే స్థాయిలో ఉన్నారు. జనవరి 5 నాటికి 18,19 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్లు 2,78,650 మంది ఉండగా అక్టోబర్ నాటికి ఆ సంఖ్య 8,11,640కి చేరింది. ఇందులో యువతులు 3,45,471 మంది ఉండగా యువకులు 4,66,067 మంది ఉన్నారు. ట్రాన్స్జెండర్ ఓట్లు 102 ఉన్నాయి.






# రైతు బంధుపైనే గులాబీ ఆశలు

ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని అందిస్తున్నది. జూన్లో ఒకసారి, డిసెంబరులో మరోసారి రైతుల ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తున్నది. కానీ ఈసారి నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో డిసెంబర్ వరకు ఆగకుండా నవంబరులోనే ప్రక్రియను పూర్తి చేయాలనుకుంటున్నది. సుమారు రూ. 7,500 కోట్లు ఈ స్కీమ్ కోసం అవసరమైనందున ఎలక్షన్ కమిషన్ నుంచి సానుకూల స్పందన వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేలా నిధులను రాష్ట్ర ఆర్థిక శాఖ సిద్ధం చేసుకుంటున్నది. తొలి టర్మ్లో ఉనికిలో లేని రైతుబంధు స్కీమ్ను 2018 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జూన్లో ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ఒక్కో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రాష్ట్రంలోని సుమారు 64 లక్షల మంది రైతులకు వారికున్న భూ విస్తీర్ణానికి అనుగుణంగా నేరుగా వారి ఖాతాల్లోనే జమచేసేలా రైతుబంధు స్కీమ్కు శ్రీకారం చుట్టింది. అనుకున్నట్లుగానే 2018 ఎన్నికల్లో ఫస్ట్ టైమ్ కంటే ఎక్కువ సీట్లు వచ్చాయి. రైతుబంధు సాయాన్ని దశలవారీగా పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు. తొలుత ఎకరానికి ఒక సీజన్కు రూ. 4 వేలు ఉన్నదాన్ని రూ. 5 వేలకు పెంచామని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే దీన్ని ఐదేండ్ల వ్యవధిలో దశలవారీగా రూ. 8 వేలకు పెంచుతామన్నారు. ఆ ప్రకారం ఈ సాయం సంవత్సరానికి రెండు సీజన్లకు కలిపి రూ. 16 వేలకు చేరనున్నది. రైతుబంధు ద్వారా ప్రభుత్వం నుంచి సహాయం అందుకుంటున్న రైతులు కృతజ్ఞతగా ఓట్లు వేస్తారన్నది కేసీఆర్ ఆలోచన.



2 లో

# ఆరుగురు అభ్యర్థుల ఖరారు

సోనీయా ఆశీస్సులతో మాజీ మంత్రి చిన్నారెడ్డికి అవకాశం.. శ్రీహరికి అండగా నిలిచిన ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే.. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, మేఘ రెడ్డి కి మొండి చెయ్యి.. రాజకీయాలలోకి చిటెం కుటుంబం నుంచి మరో వారసురాలు

## వైసీపీ ప్రభుత్వానికి లోకేశ్ సవాల్

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు28

టీడీపీ అధినేత చంద్రబాబును వ్యక్తిగత కక్షతోనే వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. రాజమండ్రి జైలులో శనివారం చంద్రబాబుతో ములాఖత్ అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వ్యక్తిగత కక్ష సాధింపులు ప్రత్యక్షంగా చూస్తున్నామని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి 50 రోజులు పూర్తైందని, ఆయన ఏ తప్పూ చేయకపోయినా కక్షతోనే అరెస్ట్ చేయించి ప్రజల మధ్యకు రానీయకుండా కుట్ర పన్నారని ఆరోపించారు. 'రాజకీయ ప్రత్యర్థులు ఓడిపోయేందుకు కష్టపడడం సహజమే. కానీ చంద్రబాబు చనిపోవాలి. ఆయన్ను చంపేస్తామని బాహాటంగానే వైసీపీ నేతలు చెబుతున్నారు.' అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. రాజమండ్రి జైలులో చంద్రబాబుతో నారా లోకేశ్,

మిగతా 2 లో



2 లో

## ప్రచార వ్యూహాలతో కేసీఆర్

## కెనడాలో నిబంధనలు కఠిన తరం



జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 28

తమ దేశానికి వస్తున్న అంతర్జాతీయ విద్యార్థులను మోసాల నుంచి రక్షించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది కెనడా. ఇకపై ప్రతి అప్లికెంట్కు చెందిన లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ని పోస్ట్ సెకెండరీ డీఎల్ఐ (డెసిగ్నేటెడ్ లెర్నింగ్ ఇన్స్టిట్యూట్స్)లు ఆమోదించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఓ కొత్త వెరిఫికేషన్ ప్రక్రియను తీసుకురానుంది. తాజా మార్పులు.. డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయి."అంతర్జాతీయ విద్యార్థులు.. కెనడాలో చదువుకునేందుకు వస్తున్నారు. కానీ కెనడా ఇంటర్నేషనల్ స్టూడెంట్ ప్రోగ్రామ్లో మోసాలు జరుగుతున్నట్టు గుర్తించాము. స్టూడెంట్కు వీసా పర్మిట్ ఇచ్చే ముందు, వెరిఫికేషన్ ప్రక్రియలో కొన్ని సంస్కరణలు తీసుకురావాలని

మిగతా 2 లో

## అధికారాన్ని కోల్పోతామన్న భయంతోనే ప్రధాని ప్రకటనలు



రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు తమ పరిధిని గుర్తుంచుకుని కామెంట్లు చేయాలి
-నేషనల్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్ పవార్

2 లో

2 లో



## ఎల్బీనగర్ గడ్డ ఎవరి అడ్డ!?

ఎల్బీనగర్ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం కొనసాగిస్తున్న మధు యాష్కీ...
నియోజకవర్గంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుతం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...
గెలుపు నాదంటే నాదే అంటున్న మీరు నేతల మధ్య రసవత్తరమైన పోరు కొనసాగనంది..
రెడ్డి సామాజిక వర్గం పుంజుకుంటుందా బీసీ సామాజిక వర్గం అధికారం చేజికించుకుంటుందా!?

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## కెనడాలో నిబంధనలు కఠిన తరం

కెనడా ప్రభుత్వం నిర్ణయించింది," అని ఓ నోటిఫికేషన్ను విడుదల చేసింది కెనడా. ఖలిస్థాన్ విషయంలో ఇండియా కెనడా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. కొన్ని రోజుల పాటు వీసా జారీ ప్రక్రియను నిలిపివేసిన ఇండియా.. ఇటీవలే పునరుద్ధరించింది. ఇండియా ఈ నిర్ణయం తీసుకున్న కొన్ని రోజులకే.. కెనడా.. తన స్టూడెంట్ వీసా వెరిఫికేషన్ ప్రక్రియలో మార్పులు తీసుకురావడం గమనార్హం."మోసాలకు సంబంధించిన దర్యాప్తుల నేపథ్యంలో ఈ ఏడాది.. చాలా మంది విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు. కొత్త ప్రాసెస్తో ఈ ఇబ్బందులు ఉండవు. లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ కరెక్ట్గా ఉంటే సరిపోతుంది," అని కెనడా ఇమ్మిగ్రేషన్ మినిస్టర్ మార్క్ మిల్లర్ తెలిపారు."పోస్ట్ గ్రాడ్యుయేషన్ వర్క్ పర్మిట్లో నిబంధనలను మార్చేందుకు ఆలోచిస్తున్నాము. కెనడాలో ఉద్యోగులకు లబ్ధిచేకూరే విధంగా రానున్న రోజుల్లో మార్పులు చేస్తాము," అని కెనడా స్పష్టం చేసింది. ఇటీవలే.. 700కుపైగా మంది భారతీయ విద్యార్థులకు డిపోర్టేషన్ లెటర్స్ అందించింది కెనడా బార్డర్ సర్వీస్ ఏజెన్సీ. వీరిలో చాలా మంది పంజాబీలు ఉన్నారు. కెనడా వర్సిటీల్లోకి ప్రవేశించే ముందు.. వీరు ఫేక్ అడ్మిషన్ లెటర్స్ సమర్పించారన్నది ప్రధాన ఆరోపణ.డిపోర్టేషన్ లెటర్స్ అందుకున్న వారిలో చాలా మంది 2018లో కెనడాకు వెళ్లిన వారు ఉన్నారు. 5ఏళ్ల పాటు విద్యాసంస్థల్లో ఉన్నప్పుడు తమను ఏమీ అనలేదని, పర్మనెంట్ రెసిడెన్సీ కోసం అప్లై చేసినప్పుడే ఇలా ఆరోపణలు చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## వైసీపీ ప్రభుత్వానికి లోకేశ్ సవాల్

భువనేశ్వర్ తో పాటు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్ అయ్యారు. కేసుతో ఎలాంటి సంబంధం లేని నా తల్లిని కూడా జైలుకు పంపిస్తామని మంత్రి రోజా వ్యాఖ్యానించారన్న లోకేశ్, స్కిల్, ఫైబర్ నెట్ కేసులో ఆధారాలుంటే చూపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. 'నిజం గెలవాలి' పేరుతో తన తల్లి భువనేశ్వరి ప్రజల్లోకి వెళ్తుంటే ఆమెను కూడా అరెస్ట్ చేస్తామంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. '50 రోజులుగా చంద్రబాబును జైలులో ఉంచి ఏం సాధించారు? కొత్త ఆధారం ఒక్కటైనా ప్రజల ముందు ఉంచగలిగారా?. స్కిల్, ఫైబర్ నెట్ కేసులో ఏ ఒక్క ఆధారమైనా చూపారా? ఆధారాలుంటే బయట పెట్టాలని సవాల్ చేస్తున్నా. స్కిల్ కేసులో నా కుటుంబ సభ్యులు, మిత్రుల పాత్ర లేదు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక్క రూపాయి అవినీతి చేయలేదు. మా ఆస్తులు, ఐటీ రిటర్న్స్ ప్రజల ముందు ఉంచేందుకు మేం సిద్ధం.' అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు.వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును ప్రజల్లోకి రానీయకుండా సైకో జగన్ బంధించారని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన్ను బయటకు రానీయకుండా లాయర్ ఫీజుకు రూ.10 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేయకుంటే జగన్ పదేళ్లు బెయిల్ పై బయట ఎలా ఉన్నారని, సొంత బాబాయిని చంపిన అవినాష్ బయట ఎలా ఉన్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 32 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, రైతుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. వైసీపీ నేతలు బస్సు యాత్ర పేరుతో గాలి యాత్ర చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత చాలా ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు.కావలిలో వైసీపీ నాయకుడికి దారి ఇవ్వలేదని, హారన్ కొట్టాడని ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి పాల్పడ్డారని, ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయని, అయినా ఇంతవరకూ చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, సైకో జగన్ ను వదిలిపెట్టమని, ప్రజల తరఫున పోరాడతామని లోకేశ్ స్పష్టం చేశారు.జైలులో చంద్రబాబు భద్రతపై ఆందోళనగా ఉందని లోకేశ్ అన్నారు. వైద్య పరీక్షల పేరుతో ఏం చేస్తారోననే భయం ఉన్నట్లు చెప్పారు. జైలు పరిసరాల్లో డ్రోన్లు ఎగురుతున్నాయని, గంజాయి సరఫరా జరుగుతుందని ఆరోపించిన ఆయన, చంద్రబాబు లోపలికి వెళ్లే దృశ్యాలు ఎలా బయటకొచ్చాయని నిలదీశారు. సీఐడీ అధికారుల కాల్ డేటా రికార్డులన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు.



## ప్రచార వ్యూహాలతో కేసీఆర్

✍ జయభేరి, మెదక్, అక్టోబరు 28

సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన సీఎం కేసీఆర్.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఓ తిరుగులేని శక్తిగా ఎదిగారు. ఉద్యమమే ఊపిరిగా సుదీర్ఘ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆకాంక్షను సాధించిన కేసీఆర్ రాజకీయ ప్రస్థానం నల్లేరుపై బండి నడకలా సాగలేదు. ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో అవమానాలు ఎదుర్కొని.. వాటినన్నింటినీ దాటుకుని అంచలంచలుగా ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన్ కాంగ్రెస్ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్).. ఆ తర్వాత.. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. ఆ ఏడాదిలోనే మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదే సమయంలో 16వ లోక్సభ ఎన్నికల్లో ఎంపీగానూ గెలిచారాయన. అయితే ఆ తర్వాత లోక్సభ పదవికి రాజీనామా చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేశారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి అధ్యక్షుడిగా, నాయకుడిగా కొనసాగుతోన్న సీఎం కేసీఆర్.. 2018 సెప్టెంబర్ 6న అసెంబ్లీని రద్దు చేసి.. ఆపై ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ముందుస్తు ఎన్నికల్లో విజయం సాధించి.. రెండోసారి తెలంగాణ రాష్ట్ర సీఎం పీటాన్ని అధిరోహించారు. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి సీఎం పీటంపై కేసీఆర్ కన్నేశారు. నవంబర్ 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనుండగా.. సీఎం కేసీఆర్ ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో పర్యటించి.. తన రాజకీయ చాణక్యతను రంగరించి ఎన్నికల ప్రచార వ్యూహాలతో ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కూడా గులాబీ దళపతి ప్రజల సంక్షేమానికే పెద్ద పీట వేశారు. ఇక ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. అందులో ఒకటి ప్రస్తుత గజ్వేల్ నియోజకవర్గం కాగా, ఇంకొటి కామారెడ్డి నియోజకవర్గంఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎం.ఏ లిటరేచర్లో డిగ్రీ అందుకున్న తర్వాత.. 1980లో ఆంధ్రప్రదేశ్ యువజన్ కాంగ్రెస్ ద్వారా తన రాజకీయ అరంగేట్రం చేశారు సీఎం కేసీఆర్. ఆ తర్వాత రెండేళ్లకే సిద్ధిపేటలోని రాఘవపూర్ యువజన కాంగ్రెస్ స్థానిక ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. అనంతరం 1983లో తెలుగుదేశం పార్టీలో చేరి.. 1985లో తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని సిద్ధిపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 198788 మధ్యలో రాష్ట్ర సహాయ మంత్రిగా పనిచేశారు. 198889 మధ్యలో కరువు నియంత్రణ మంత్రిత్వశాఖ మంత్రిగా సేవలు అందించారు. ఇక 1989లో మళ్లీ సిద్ధిపేట నియోజకవర్గం నుంచే తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1989 నుంచి 1993 వరకు టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. 1993లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా, 1994లో మళ్లీ సిద్ధిపేట నుంచే ఎమ్మెల్యేగా గెలుపొందారు సీఎం కేసీఆర్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయంలో 1997 నుంచి 2000 దాకా రవాణ శాఖ మంత్రిగా పని చేసిన ఆయన.. 1999లో అసెంబ్లీకి ఎన్నికై, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్గా రెండేళ్లు పని చేశారు. అనంతరం 2001లో తెలుగుదేశం పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. అంతేకాదు 2004లో క్యాబినెట్ హోదాలోనూ కార్మిక మంత్రిగా పని చేశారు కేసీఆర్.

# ఎల్బీనగర్ గడ్డ.. ఎవరి అడ్డ!?



**ఎల్బీనగర్ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం కొనసాగిస్తున్న మధు యాష్కీ ... నియోజకవర్గంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుతం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి... గెలుపు నాదంటే నాదే అంటున్న మీరు నేతల మధ్య రసవత్తరమైన పోరు కొనసాగనుంది.. రెడ్డి సామాజిక వర్గం పుంజుకుంటుందా బీసీ సామాజిక వర్గం అధికారం చేజికించుకుంటుందా!?**

✍ జయభేరి, ఎల్బీనగర్ :

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల పోటీ ఈసారి రసవత్తరంగా సాగనుంది... అనుకోని విధంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో రామ్మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో కలవడం దీనికి పాజిటివ్ కోణంలో మధుయాష్కి గౌడ్ కి కాంగ్రెస్ లో ఎల్బీనగర్ నుంచి పోటీ చేసే అవకాశం లభించడం ఇప్పుడు ప్రస్తుతం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి ముచ్చెమటలు పట్టిస్తున్నాయి.. దేవి రెడ్డి సుధీర్ అంటే ఎవరికి అర్థం కాదు తాను ఏం చేస్తాడో ఎవరికీ తెలియదు ఎవరికి చెప్పాడు తనకు అవసరం ఉన్నప్పుడే తన మంది మార్బలాన్ని పిలిపించుకొని పనులు చకచగా కాయిస్తాడు.. అనే ఆరోపణలు ఎవ్వరిని అడిగిన ఎల్బీనగర్ నియోజకవర్గం లో చెప్తారు.. ఇక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఎలాగైనా మూడవసారి గెలవాలని ఉద్దేశంతో



ఎంతకైనా తెగించే గుణం ఆయన సొంతం.. ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే అతి పెద్ద నియోజకవర్గం ఇక్కడ బడుగు బలహీన వర్గాలు మైనారిటీలు ఎక్కువగా ఉంటారు అలాగే వీరితోపాటు గౌడ సామాజిక వర్గం కూడా బాగానే ఉంటుంది.. ఇక రెడ్డి సామాజిక వర్గం నుంచి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఓట్లు దండుకునే అవకాశం కనిపిస్తున్న ఈసారి రెడ్డి సామాజిక వర్గం దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి అనుకూలంగా కనిపించడం లేదు...

**ఎందుకంటే ఎల్బీనగర్లో ఇప్పటికే ఫ్లై ఓవర్లు కట్టినాను అభివృద్ధి చేశాను అని చెప్పుకొస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆయనపై భూకబ్జా ఆరోపణలు సొంతవారికి ప్రభుత్వం నిధులు అప్పజెప్పారన్న ఆరోపణలు ప్రతిపక్ష పార్టీల నుంచి గుప్పున వినిపిస్తున్నాయి... వీటన్నింటినీ బట్టి చూస్తే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి మైనస్లు ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో మధు యాష్ కి గౌడ్ ఇక్కడ గౌడ సామాజిక వర్గాన్ని ఏకం చేస్తూ ఇప్పటికే రాజకీయాన్ని మొదలెట్టి దాదాపు సుధీర్ రెడ్డి కార్పొరేటర్ లను ఓ నలుగురు ఐదుగురిని తన ఖాతాలో వేసుకున్నట్టు సమాచారం.. రాజకీయంలో పైకి నవ్వుతూ కనిపించిన లోపల తడి గుడ్డతో గొంతు కోసే యత్నాలు సాగుతూ ఉంటాయి.**

**ఇటు ప్రస్తుత ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి ఆ గుణం స్పష్టంగా కనిపిస్తుంది.. ఇక గౌడ సామాజిక వర్గంలో ఉన్న రామ్మోహన్రావు గౌడ్ కచ్చితంగా మధు ఎస్కీ గౌడ్ కి సపోర్ట్ చేయాల్సిందే ఎందుకంటే కాంగ్రెస్ కండువా కప్పుకున్న తరువాత ఆయన మాజీ కార్పొరేటర్లు ప్రస్తుతం దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఫంక్షన్ ఉన్న కార్పొరేటర్లు కాంగ్రెస్కు అనుకూలంగా మారి పోవడంతో మధుయాష్కి గౌడు కు విజయం దాదాపు ఖాయమని స్పష్టంగా వినిపిస్తోంది...**

దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా మరొకసారి గెలవాలి అని అంటే భారీగా నిధులు ఖర్చు చేయాల్సిందేనా అయిన డబ్బులు పంచితే ఓట్లు వేస్తారని నమ్మకం ఉందా పోనీ డబ్బులు పంచాడు అనుకోండి కచ్చితంగా ఓట్లు రాలుతాయా అనే అనుమానం లేకపోలేదు.. దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఇప్పటికే జర్నలిస్టులు అందరికీ ఇండ్ల పట్టాలు ఇస్తాను అని చెప్పి అవి చాక్లెట్ల బిస్కెట్ల అని నోరు పారేసుకున్న సంగతి విధితమే.. కాదు కాదు యూట్యూబర్లకు ఆన్లైన్ పేపరులకు ఇళ్ల సాగాలు ఏడ తేవాలి అని చెప్పి నాలుగు కర్చుకుని పొడుగు పత్రికలకే ఇచ్చేసిన ఘనత దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కే దక్కుతుంది.. తెలంగాణ ఉద్యమంలో ఆయన అనుకున్న పొడుగు పత్రికలు ఆనాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాయా.. అని చిన్న పత్రికలు యూట్యూబర్స్ దుమ్మెత్తి పోస్తున్నారు.. ఇక కాంగ్రెస్ వస్తే కచ్చితంగా మీకు అన్ని విధాల సంక్షేమం అభివృద్ధి దక్కుతుంది అని నమ్మకాన్ని కలిగించారు ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలంగా తయారు చేసిన మల్రెడ్డి రామిరెడ్డి.. ప్రస్తుతం ఆయన చేసిన కష్టం కాంగ్రెస్ దశ తిప్పేనా అనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి...

**మొత్తానికి మధుయాష్కీ గౌడ్ ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్నాక ఈసారి దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఆశాభంగం కలగక మానదు... దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వర్సెస్ మధుయాష్ కి గౌడ్ అంటే బడుగు బలహీన మైనారిటీ సాదా సీదా పేద ప్రజలు కాంగ్రెస్ నే నమ్ముతారా లేదంటే సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి గడప అధికార ప్రభుత్వానికి ఓటేసే అవకాశాలు కనిపిస్తాయి అంటే ఎల్బీనగర్ నియోజకవర్గం లో పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది..**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఈసారి పులుసుకుంటే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పై ఉన్న ఆరోపణలు బయటికి తీసే అవకాశాలు లేకపోలేదు. తొందర ఎందుకు సుందరవదన ముందర ఉంది ముసళ్ళ పండుగ అని ముక్కును వేలేసుకుంటున్నారు ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు..



...✍ కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

## రైతు బంధుపైనే గులాబీ ఆశలు

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 28

ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని అందిస్తున్నది. జూన్లో ఒకసారి, డిసెంబరులో మరోసారి రైతుల ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తున్నది. కానీ ఈసారి నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో డిసెంబర్ వరకు ఆగకుండా నవంబరులోనే ప్రక్రియను పూర్తి చేయాలనుకుంటున్నది. ఎన్నికల కారణంగా స్టేట్లో ఎలక్షన్ కోడ్ అమలవుతున్నందున ఈ స్కీమ్ను అమలు చేయాలంటే విధిగా కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలనుకుంటున్నది. అయితే ఈసీ నుంచి అనుమతి వస్తుందా? రాదా? అనే సస్పెన్స్ కొనసాగుతోంది.అన్ని స్కీముల అమలును అటకెక్కించిన రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సాయం కోసం నిధులను సమకూర్చుకున్నది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే రైతుబంధు సాయాన్ని ఒక నెల రోజులు అడ్వాన్స్ చేసి ఎన్నికలకు ముందే రైతులకు అందించాలనుకుంటున్నది. ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరి వారంలో ఫండ్స్ రిలీజ్ చేయడం ఆనవాయితీ. కానీ ఈ సారి మాత్రం ఓట్ల పండుగ కావడంతో ప్రయోజనం పొందేందుకు ఈ తరహా కసరత్తు చేస్తున్నది.సుమారు రూ. 7,500కోట్లు ఈ స్కీమ్ కోసం అవసరమైనందున ఎలక్షన్ కమిషన్ నుంచి సానుకూల స్పందన వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేలా నిధులను రాష్ట్ర ఆర్థిక శాఖ సిద్ధం చేసుకుంటున్నది.తొలి టర్మ్లో ఉనికిలో లేని రైతుబంధు స్కీమ్ను 2018 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జూన్లో ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ఒక్కో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రాష్ట్రంలోని సుమారు 64 లక్షల మంది రైతులకు వారికున్న భూ విస్తీర్ణానికి అనుగుణంగా నేరుగా వారి ఖాతాల్లోనే జమచేసేలా రైతుబంధు స్కీమ్కు శ్రీకారం చుట్టింది. దీని ద్వారా ఓట్లు రాలుతాయని కేసీఆర్ భావించారు. అనుకున్నట్లుగానే 2018 ఎన్నికల్లో ఫస్ట్ టైమ్ కంటే ఎక్కువ సీట్లు వచ్చాయి. ఈసారి కూడా అదే ఫార్ములాను బీఆర్ఎస్ అమలు చేయాలనుకుంటున్నది. త్వరలోనే రైతుబంధు నిధుల విడుదలకు పర్మిషన్ ఇవ్వాల్సిందిగా ఎలక్షన్ కమిషన్కు లేఖ రాయనున్నట్లు అధికార వర్గాల సమాచారం.రైతుబంధు కురిపించే ఓట్లను గమనంలోకి తీసుకొని ఈ సాయాన్ని దశలవారీగా పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు. తొలుత ఎకరానికి ఒక సీజన్కు రూ. 4 వేలు ఉన్నదాన్ని రూ. 5 వేలకు పెంచామని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే దీన్ని ఐదేండ్ల వ్యవధిలో దశలవారీగా రూ. 8 వేలకు పెంచుతామన్నారు. ఆ ప్రకారం ఈ సాయం సంవత్సరానికి రెండు సీజన్లకు కలిపి రూ. 16 వేలకు చేరనున్నది. రైతుబంధు ద్వారా ప్రభుత్వం నుంచి సహాయం అందుకుంటున్న రైతులు కృతజ్ఞతగా ఓట్లు వేస్తారన్నది కేసీఆర్ ఆలోచన. అందువల్లనే ఈసారి పోలింగ్ కంటే ముందే రైతుబంధు సాయం ఇస్తే దానికి ప్రతిఫలంగా ఓట్లు పొందవచ్చన్నది ప్లాన్. ఎన్నికలు వచ్చినప్పుడల్లా కొత్త స్కీమ్లను తెరపైకి తీసుకురావడం కేసీఆర్ పొలిటికల్ స్ట్రాటెజీ. గత అనుభవాలు కూడా దీన్నే ధృవీకరిస్తున్నాయి. హుజూరాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక సందర్భంగా దళితబంధు స్కీమ్ను ప్రవేశ పెట్టారు. దళిత కుటుంబాలకు వన్ టైమ్ సాయంగా రూ. 10 లక్షలను ప్రకటించారు. అయినా హుజూరాబాద్లో చేదు అనుభవమే వచ్చింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా వరదల నష్టం పేరుతో తలా రూ. 10 వేల సాయాన్ని బాధితులకు నగదు రూపంలో ఇచ్చారు. ఇక్కడ కూడా ఆశించినంతటి స్థాయిలో సాలిడ్ మెజారిటీ రాలేదు. ఈసారి కాంగ్రెస్తో గట్టి పోటీ ఎదుర్కొంటున్నందున మరోసారి రైతుబంధు ద్వారా ఓటర్లకు రుచి చూపించే ప్రయత్నం జరుగుతున్నది.అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డబుల్ ఇండ్ల పంపిణీ, గృహలక్ష్మి పేరుతో సొంతింటి నిర్మాణానికి రూ.




3 లక్షల సాయం, చేతివృత్తులకు చేయూత పేరుతో బీసీలకు రూ. లక్ష సహాయం, మైనారిటీలకు ఇంతే మొత్తంలో పంపిణీ, విద్యార్థులకు స్కూళ్లలోనే బ్రేక్ ఫాస్ట్ అందించడం.. ఇలాంటివి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో ఏవీ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. అన్నీ మొక్కుబడి ప్రారంభోత్సవాలతోనే ఆగిపోయాయి. సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్గా మిగిలిందని చెప్పుకోడానికి, ఎన్నికల ప్రచారం సమయంలో ఆన్గోయింగ్ స్కీమ్లు పేరుతో ముమ్మరంగా అమలు చేయడానికే వీటిని ప్రభుత్వం లాంచ్ చేసినట్లు కనిపిస్తున్నదిఎన్నికల సంఘం నుంచి ప్రత్యేక పర్మిషన్ తెచ్చుకుని రైతుబంధు సాయాన్ని అందించినా, అది ఏ మేరకు ఓట్లు రాలుస్తుందనే అనుమానాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. పర్మిషన్పై గులాబీ నేతల్లో అనుమానాలు ఉన్నప్పటికీ రైతులు కూడా ఈసారి భిన్నంగా స్పందిస్తున్నారు. పేదలకు ఉపయోగపడాల్సిన పంట పెట్టుబడి సాయం భూస్వాములకు కూడా ప్రభుత్వం అందించడాన్ని రైతులు వ్యతిరేకిస్తున్నారు. వారి కోసమే కేసీఆర్ ఈ స్కీమ్ పెట్టారన్న విమర్శలు వస్తున్నాయి. పంట కొనుగోళ్లకు గిట్టుబాటు ధర అమలు చేస్తే రైతుబంధు కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయాలనూ వ్యక్తం చేస్తున్నారు.ఈ తరహా వ్యాఖ్యల నేపథ్యంలో ఆశించిన స్థాయిలో రైతుబంధు ఓట్లను కురిపిస్తుందా లేదా అనే భయం అధికార పార్టీ అభ్యర్థులను వేధిస్తున్నది. సిక్స్ గ్యారెంటీస్ లో కాంగ్రెస్ ప్రకటించిన వరి పంటకు రూ. 500 బోనస్, గిట్టుబాటు ధర పెంపు, రైతుబంధు సాయాన్ని రూ. 15 వేలకు పెంచడం.. ఇవన్నీ రైతుల్ని పునరాలోచనలోకి నెట్టాయి.

## అధికారాన్ని కోల్పోతామన్న భయంతోనే ప్రధాని ప్రకటనలు

✍ జయభేరి, ముంబై, అక్టోబర్ 28

కేంద్రంలో వ్యవసాయ మంత్రిగా నేషనల్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్ పవార్ ఉన్నప్పుడు రైతులకు ఏం చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిలదీయడాన్ని పవార్ శనివారంనాడు తప్పుపట్టారు. మోదీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. మోదీ వ్యాఖ్యలపై పవార్ సూటిగా స్పందిస్తూ... షిర్డీ సాయిబాబా దర్శనం కోసం వచ్చిన మోదీ ఆ పని చూసుకుని ఉంటే సరిపోయేదని అన్నారు. దేశ ముఖచిత్రం ఒకసారి చూస్తే, బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలు కానీ, ఇతర పార్టీలకు వెన్నుపోటు పొడిచి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రాలు కానీ చాలానే కనిపిస్తాయని, బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట కూడా బలహీనంగానే ఉన్నాయని అన్నారు. అధికారాన్ని కోల్పోతామన్న భయం కారణంగానే ఆయన (ప్రధాని) ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పవార్ విమర్శించారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు తమ పరిధిని గుర్తుంచుకుని కామెంట్లు చేయాల్సి ఉంటుందని హితవు పలికారు. ప్రధానమంత్రి పదవి చాలా కీలకమైన పదవని, ఆ పదవిలో ఉన్న వారు తమ హోదాను గుర్తెరిగి స్టేట్మెంట్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.''ఆయన (ప్రధాని) నన్నెందుకు టార్గెట్ చేసి మాట్లాడారో నాకు తెలియదు. సరైన సమాచారం లేకుండానే ఆయన మాట్లాడారని నేను అనుకుంటున్నాను. ఆయన నాపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా ఆ పదవికి ఉన్న హోదాను, ప్రాధాన్యతను నేను గౌరవిస్తాను'' అని ముంబైలో మీడియాతో మాట్లాడుతూ పవార్ అన్నారు. అధికారం కోల్పోతామనే భయం కారణంగానే ప్రధాని ఇలాంటి కామెంట్లు చేసి ఉంటారని తాను అనుకుంటున్నానని చెప్పారు. షిర్డీలో సాయిబాబా దర్శనం కోసం శుక్రవారంనాడు వచ్చిన ప్రధాన మంత్రి మోదీ.. యూపీఏ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న శరద్ పవార్పై ఘాటు విమర్శలు చేశారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల సాధికారత కోసం చురుగ్గా పనిచేస్తోందని, కానీ మహారాష్ట్రలోని కొందరు రైతు ప్రతినిధుల ముసుగులో రాజకీయాలకు పాల్పడుతున్నారని పరోక్షంగా పవార్ను విమర్శించారు. యూపీఏ హయాంలో రైతుల కోసం అప్పటి వ్యవసాయ మంత్రి ఏం చేశారని నిలదీశారు. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయ శాఖ మంత్రిగా తాను ఉన్నప్పుడు సంక్షుభిత పరిస్థితులను తాను చవిచూడాల్సి వచ్చిందని పవార్ చెప్పారు. వ్యవసాయ మంత్రిగా 2004 నుంచి 2014 వరకూ తాను ఉన్నానని, మొదటి రోజు నుంచి కూడా తాను సంక్షోభ పరిస్థితులే చూశానని అన్నారు. అయితే దానిని అధిగమించామని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునే డాక్యుమెంట్పై తాను సంతకం చేశానని, అదే జరగకపోయి ఉంటే పీడీఎస్ పంపిణీ నిలిచిపోయేదని చెప్పారు. ఇదే సమయంలో వివిధ పంటలకు కనీస మద్దతు ధరను పెంచాలని నిర్ణయం తీసుకున్నానని, పలు పంటల ఎంఎస్పీ అనేక రెట్లు పెంచడం జరిగిందని తెలిపారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల గురించి అడిగిన ఒక ప్రశ్నకు పవార్ సూటిగా సమాధానమిస్తూ, పరిస్థితి బీజేపీకి అనుకూలంగా లేదని అన్నారు. ప్రతిచోట ప్రభుత్వాలు మారుతాయని తాను చెప్పను కానీ, బీజేపీకి వ్యతిరేక పరిస్థితి ఐదు రాష్ట్రాల్లోనూ కనిపిస్తోందన్నారు. లోక్సభ ఎన్నికలపై ఇప్పటికిప్పుడు తాను ఎలాంటి అంచనా వేయలేదన్నారు.

# కార్మిక భవన్ నిర్మించి ఇస్తానని బిఎల్ఆర్ హామీ

జయభేరి, కాప్రా :

ఉప్పల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని మద్దతు జరుగుతూ నవంబర్ 5వ తారీఖున భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల ఆత్మీయ సమ్మేళన సభ మల్లాపూర్ లో నిర్వహించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య అధ్యక్షతన సైనిక్పురి బిఎల్ఆర్ ఆఫీసులో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో అధికంగా కార్మికులు నివాసం ఉండే ప్రాంతం కావున కెసిఆర్ ప్రవేశపెట్టిన కార్మికుల సంక్షేమ పథకాలను విస్తృతంగా కార్మికవాడల్లో ప్రచారం నిర్వహించి బండారి లక్ష్మారెడ్డి గెలుపు అసంఘటిత రంగకార్మికులందరినీ ఏకం చేసి సభ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అభ్యర్థి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..






నా ట్రస్టు ద్వారా కార్మికులకు అనేక సేవా కార్యక్రమాలు చేశాను కావున పార్టీ నా సేవను గుర్తించి సీఎం నాకు టికెట్ ఇవ్వడం జరిగింది. నా గెలుపుకు మీరు కృషి చేయాలని అన్నారు. నేను గెలిచిన వెంటనే ఉప్పు నియోజకవర్గం ప్రాంతంలో కార్మిక భవన్ నిర్మించి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనికిగాను కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసిన బిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాండు నాయక్, రమేష్, స్కూల్ వ్యాన్ యూనియన్ అధ్యక్షులు డి సిహెచ్ సాయికుమార్, హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు హమాలి శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ నాయకులు కురుమయ్య, యాకస్వామి, NFC ఎంప్లాయిస్ యూనియన్ రూప్ చందు, డీసీఎం యూనియన్ అధ్యక్షులు కోరప్ప అంజన్న, ఇండస్ట్రియల్ అధ్యక్షులు బూరుగు మారుతి రావు, బిపిఎల్ కంపెనీ నాయకులు రవి, డొమెస్టిక్ యూనియన్ నాయకురాలు నిర్మలారెడ్డి, పెయింటర్ యూనియన్ అధ్యక్షులు మధు కుమార్, రాజు, అశోక్, రామాంజనేయులు, ఉప్పల్ నియోజకవర్గ కార్మిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొని ఐదో తారీఖున జరిగే కార్మికుల సభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.



# బండారి లక్ష్మారెడ్డిని అక్కున చేర్చుకున్న చిల్కనగర్ ఓటర్లు

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చిల్కనగర్ డివిజన్ లో బొడ్రాయి నుండి మర్ల మైసమ్మ, మల్లికార్జున నగర్ మీదుగా గడపగడపకు తిరుగుతూ ఆత్మీయంగా అందర్నీ కలుస్తూ, ఓటర్ల సమస్యలు ఓపికగా వింటూ, వాటికి తగిన పరిష్కార హామీనిచ్చారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోని ఓటర్లకు స్పష్టంగా వివరిస్తూనే కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరుతూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. బండారి లక్ష్మారెడ్డి రాకతో కార్యకర్తల్లో జోష్ పెరిగి జై కేసీఆర్, జై బిఎల్ఆర్ నినాదాలతో చిల్కనగర్ కాలనీలన్ని మార్మోగిపోయాయి. తన రాక కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఓటర్లను ఆత్మీయంగా పేర్లు పెట్టి పలకరిస్తూ, గులాబీ సైన్యంతో ముందుకు సాగుతున్న బండారి లక్ష్మారెడ్డికి మహిళా ఓటర్లు బతుకమ్మల ఆటలతో, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఉప్పల్ నియోజకవర్గంలో అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తామని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రసిడెంట్లు, ముఖ్య నాయకులు, ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకులు కారు ఎక్కేసారు

## ఉప్పల్ కాంగ్రెస్ కి పెద్ద ఎదురు దెబ్బ

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి గా పరమేశ్వర్ రెడ్డి నీ ప్రకటించినప్పటినుంచి వరుసగా కాంగ్రెస్ కి ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మ రెడ్డి తో పాటు సోమశేఖర్ రెడ్డి కూడ కారు ఎక్కేసారు. అయితే మైనారిటీ విభాగం సోదరులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి ముఖ్య అనుచరుడు మొహమ్మద్ అసిఫ్, మోసినలాల బిఆర్ఎస్ కారు ఎక్కేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మ రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అంజాద్ భాయ్, జేమషాద్, ఫహీం పలువురు పాల్గొన్నారు.





# ఆరుగురు అభ్యర్థుల ఖరారు

జయభేరి, మహబూబ్ నగర్ :

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిపోయిన ఆరు స్థానాలకు అభ్యర్థులను శుక్రవారం ప్రకటించింది. మాజీ మంత్రి చిన్నారెడ్డికిచిటేం కుటుంబానికి చెందిన డాక్టరు పర్ణిక రెడ్డి కి జాబితాలో చోటు దక్కడం విశేషం కాగా, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, పెద్ద మందడి ఎంపిపి మెఘారెడ్డి కి అవకాశం దక్కక పోవడం తో వారి అనుచరగణం నిరాశకు గురయ్యారు. మొత్తం ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రకటించడం తో , అధికార పార్టీ కి ధీటుగా ఎన్నికల ప్రచారానికి పార్టీ నాయకులు, శ్రేణులు సన్నద్ధం అవుతున్నారు. మొదటి విడత 8 నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులు ప్రకటించిన హస్తం పార్టీ, రెండవ జాబితాలో లిస్టులో మిగిలిపోయిన ఆరు స్థానాలు అభ్యర్థుల ప్రకటించడంతో ఉత్కంఠకు తెరపడింది.

రెండవ జాబితాలో మక్తల్ అసెంబ్లీ నియోకవర్గం నుంచి ఒకే ఒక్క బీసీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి పోటీ చేసే అవకాశం లభించింది. పలు సమీకరణాల కారణంగా పలువురి పేర్లు తెరమీదికి వచ్చాయి. గత మూడు దశాబ్దాలుగా పార్టీ నమ్ముకొని పనిచేస్తున్న శ్రీహరి చివరికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఆశీస్సులతో అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. వనపర్తి నుండి పోటీ చేసే అవకాశం పెద్ద ముందటి ఎంపీపీ మేఘ రెడ్డికి దక్కుతుందని అందరూ ఊహించారు. చివరకు కాంగ్రెస్ అధిష్టానం, సోనియా గాంధీ ఆశీస్సులతో చిన్నారెడ్డికి టికెట్ దక్కింది. చిట్టెం కుటుంబం నుండి మరొకరికి నారాయణపేట నియోజకవర్గ నుండి పోటీ చేసే అవకాశం లభించింది. మక్తల్ ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్ రెడ్డి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ స్వయనా సోదరుడు చిట్టేం వెంకటేశ్వర రెడ్డి కుమార్తె పర్ణిక రెడ్డి కి పోటి చేసే అవకాశం లభించింది. పర్ణిక రెడ్డి అప్పట్లో నారాయణ పేట ఎమ్మెల్యేగా ఉన్న ఆమె తాత చిట్టెం నర్సిరెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి నక్సలైట్ల కాల్పుల్లో మృతిచెందిన విషయం తెలిసిందే. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి అనురుద్ రెడ్డి మధ్య టికెట్ కోసం మొదటి నుండి పోరు సాగుతూ వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులు పోటీకి గెలిచి వారి తరఫున ప్రచారాలు నిర్వహించడం. రాహుల్ గాంధీ బట్టి విక్రమార్క పాదయాత్రలను జయప్రదం చేయడంలో ప్రధాన భూమికలు పోషించడం. కోమిటిరెడ్డి బ్రదర్స్ కు అత్యంత సన్నిహితుడు కావడంతో అనిరుధ్ కు టికెట్ లభించింది. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్కు టికెట్టు దొరకకపోవడంతో ఆయన అనుచర వర్గంలో నిరాశలు మునిగిపోయింది. నారాయణపేట నుండి అయినా పోటీ చేసే అవకాశాలు లభిస్తుందని ఆశించారు. కానీ ఆ అవకాశం కూడా దక్కలేదు. వనపర్తి నుండి టికెట్ ఆశించిన మేఘా రెడ్డి పేరే జాబితాలో ఉంటుందని అందరూ భావించారు. కానీ సోనియా ఆశీస్సులతో ఆ అవకాశం మాజీ మంత్రి చిన్నారెడ్డికి దక్కింది. దేవరకద్ర నియోజకవర్గం నుండి డిసిసి అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి పేరు మొదటి జాబితాలోని రావాల్సి ఉంది. కారణాలు ఏవి అయినా రెండో జాబితాలో ఆయన పేరు వచ్చింది. శుక్రవారం ప్రకటించిన జాబితాలో ఆయన పేరు రావడంతో అభిమానులు ఉత్సాహం నెలకొంది.

ఈ మధ్య భారతీయ జనతా పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం దొరికింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా మొదటి రెండవ జాబితాలను కలిసి మొత్తం 14 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులు ప్రకటించింది. వీరిలో గద్వాల, మక్తల్, షాద్నగర్ నియోజకవర్గం బీసీలకు కేటాయించగా మిగిలిన వాటిలో అల్లంపూర్ అచ్చంపేట నియోజకవర్గం లో ఎస్సీలకు రిజర్వు కాగా మిగిలిన 10 స్థానాల్లో అగ్రవర్ణాలకే దక్కాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నుండి సరిత, నారాయణ పేట నుండి పర్ణిక కా రెడ్డికి టికెట్ కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇద్దరు మహిళలకు పోటీ చేసే అవకాశాలు దక్కాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన పూర్తి కావడంతో అధికారం టిఆర్ఎస్ పార్టీకి ధీటుగా ప్రచారం చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటుంది.



# మీ బిడ్డగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

జయభేరి, మేడిపల్లి :

సేవ దృక్పథంతో చేసే రాజకీయాలను కార్పొరేట్ రాజకీయాలుగా మలిచిన మల్లారెడ్డిని మేడ్చల్ నుండి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు బోడుప్పల్ తిరుమల పద్మావతి గార్డెన్ లో జరిగిన పీర్జాదీగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలను డబ్బు మయం చేసి మద్యాన్ని ఏరులై పారిస్తూ రాజకీయాలను అపహాస్యం చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని మేడ్చల్ నుండి తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.మల్లారెడ్డి రాజకీయాలలోకి వచ్చి కార్పొరేట్ విద్యాసంస్థలలో సీట్లు అమ్మినట్లే కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లను అమ్ముకున్నాడని వాపోయాడు.

**మీ బిడ్డగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి**

బోడుప్పల్ లోని ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన నేను ఈ రోజు ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయికి చేరుకోవడానికి నా బోడుప్పల్ ప్రజల ఆశీర్వాదమే ముఖ్య కారణమని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. నవంబర్ 30 వరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు అహో రాత్రులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం పరిధి లోని వివిధ మండలాలకు చెందిన వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, సీనియర్ నాయకులు, మాజీ, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా సెల్, s.c సెల్, బీసీ సెల్, మైనారిటీ, st. సెల్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ మాటలు నమ్మి.. కర్ణాటక రైతుల్లా మోసపోవద్దు

జయభేరి, కాప్రా :

ఉప్పల్ నియోజకవర్గంలోని గెలుపే లక్ష్యంగా మీర్ పెట్ హౌసింగ్ బోర్డు కాలనీలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, న్యూ నర్సింహా నగర్, నర్సింహా నగర్, ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ, ఓటర్ల సమస్యలు తెలుసుకుంటూ, వాటికి తగిన పరిష్కార హామీలు ఇస్తూ, బిఆర్ఎస్ మేనిఫెస్టోని ఓటర్లకు స్పష్టంగా వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేసీఆర్ పెంచిన పెన్షన్లు, 400లకే ఇస్తానన్న గ్యాస్ తో పాటు అన్ని పథకాలు మన ఇంటికి చేరాలంటే, ఉప్పల్ నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే, కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమనీ, అందుకు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు. ఈ ప్రచారంలో ఓటర్లు నుండి ఊహించని రీతిలో అనూహ్య స్పందన లభించింది. బండారి లక్ష్మారెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతూ, కేసీఆర్ ని తప్ప ఇంకెవ్వరినీ నమ్మే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ వాళ్ళను నమ్మి కర్ణాటక రైతుల్లా కష్టపడలేమంటు తేల్చి చెప్పేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం అంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ ప్రచారంలో స్థానిక కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, డివిజన్ ప్రసిడెంట్ , పలువురు ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ వార్డు బూత్ కమిటీ నియామకం

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డు బిఆర్ఎస్ బూత్ కమిటీ శనివారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఇంటింటికీ చేరవేసి పార్టీ గెలుపుకై ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు విజయరావు, రమేష్, సంతోష్, శంకర్, చింటు, సంజీవ, శ్రావణ్ గౌడ్, యూసెఫ్, రాము ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న 77 కేజీల గంజాయి స్వాధీనం

## ఇద్దరు నిందితుల అరెస్ట్.. కేసు వివరాలు వెల్లడించిన ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎన్ మహేష్, సీఐ మారయ్య బాబు

జయభేరి, గుంటూరు :

కారులో అక్రమంగా తరలిస్తున్న 77 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఈ బీ సీఐ మారయ్య బాబు తెలిపారు. మంగళగిరి నవులూరు లోని ఎస్ ఈ బీ కార్యాలయం ఆవరణలో ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎన్ మహేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఎస్ ఈ బీ హెడ్ క్వార్టర్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె మహేశ్వరరాజు, గుంటూరు ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎన్ మహేష్ పర్యవేక్షణలో శనివారం తన సిబ్బందితో కాజ టోల్ గేట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అదే సమయంలో డీఎల్ 8 సీబీ వీ 0900 నెంబరు కలిగిన కారును ఆపి తనిఖీ చేయగా 77 కేజీల గంజాయి ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. విశాఖ జిల్లా అంగనంపూడి వద్ద నుంచి బెంగుళూరుకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన సోహైల్ పాషా, ఇమ్రాన్ అహ్మద్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా కు కారకుడైన బెంగుళూరు కు చెందిన ముహమ్మద్ సూఫీయల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఈ బీ సీఐ మారయ్య బాబు తెలిపారు.




# "ప్రేమకథ" సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్

కిషోర్ కేవస్ డి, దియా సితెపల్లి హీరో హీరోయిన్లుగా నటి స్తున్న సినిమా "ప్రేమకథ". ఈ చిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి. విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్య వహరిస్తున్నారు. శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేమకథ సినిమా ఫస్ట్ లుక్ ను స్టార్ డైరెక్టర్ హరీశ్ శంకర్ రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ బాగుందని, సినిమా సూపర్ హిట్ కావాలని మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు హరీశ్ శంకర్. వైవిధ్యమైన లవ్ స్టోరీతో నేటితరం యువ ప్రేక్షకులకు నచ్చేలా ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు శివశక్తి రెడ్ డీ. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ప్రేమకథ చిత్రాన్ని త్వరలో థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. నటీనటులు కిషోర్ కేవస్డి, దియా సితెపల్లి, రాజ్ తిరందాసు, వినయ్ మహదేవ్, నేత్ర సాధు తదితరులు.




# గోవాలో దేవర పోరాటం

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'దేవర' చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ప్రస్తుతం గోవాలో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఈ హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు ప్రధానాకర్షణగా నిలుస్తాయని, వీటికోసం హాలీవుడ్ స్టంట్ మాస్టర్స్ పనిచేస్తున్నారని చిత్ర బృందం పేర్కొంది. ఈ షెడ్యూల్ అనంతరం కర్ణాటకలోని గోకర్ణలో కీలక సన్నివేశాలను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతంలోని తన ప్రజలను కాపాడుకోవడానికి ఓ ధీరోదాత్తుడైన వ్యక్తి చేసే పోరాటమే ఈ చిత్ర ఇతివృత్తం. ఎన్టీఆర్ ఆర్టస్, యువ సుధ ఆర్టస్ పతాకాలపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదలకానుంది.



# ఆకట్టుకుంటున్న రేజ్ ఆఫ్ తీక్షణ



యాక్షన్ క్వీన్ డా|| ప్రియాంక ఉపేంద్ర 50వ చిత్రం గా 'డిటెక్టివ్ తీక్షణ' తో ప్రేక్షకుల ముందుకి వస్తున్నారు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ చిత్రం పై మంచి అంచనాలు ఏర్పడేలా చేసింది. త్రివిక్రమ్ రఘు దర్శకత్వంలో నిర్మాతలు గుత్తా ముని ప్రసన్న, ముని వెంకట చరణ్, పురుషోత్తం.బి.కోయురు, ఈవెంట్ లింక్స్ ఎంటర్టైన్మెంట్ మరియు ఎస్ డి సి సినీ క్రియేషన్స్ బ్యానర్ ల పై ఖర్చుకి వెనుకాడకుండా నిర్మించారు. భయంకరమైన హత్యల నేపథ్యంలో డిటెక్టివ్ తీక్షణ గా ప్రియాంక ఉపేంద్ర ఈ కేసును సాల్వ్ చేయడానికి ఎంట్రీ ఇస్తుంది. థ్రిల్లింగ్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ మేళవింపుతో డిటెక్టివ్ తీక్షణ తెరకెక్కింది. యాక్షన్ సన్నివేశాల లో కూడా ప్రియాంక ఉపేంద్ర తన స్టంట్స్ తో మెప్పించారు. ట్రైలర్ చిత్రం మీద అంచనాలను మరింతగా పెంచింది. నేడు టీమ్ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్, రేజ్ ఆఫ్ తీక్షణ ను విడుదల చేశారు. "రణరణమున రథము నిలిపి, రుధిర నదిని ఎదురు మలిపి.. కుత్తుకల కోట కూల్చే తీక్షణా.. కణకణమున యుద్ధ నీతి, కనికరమే లేని యువతి క్రూర కథల కత్తివేటు తీక్షణా.."

.. అంటూ సాగే ఈ ఎనర్జిటిక్ సాంగ్ లో తీక్షణ తను అనుకున్నది సాధించేందుకు ఎంతకైనా తెగించే తీరుని రేజ్ ఆఫ్ తీక్షణ పాట రూపంలో వివరించారు. ఈ పాటకు లిరిక్స్, సంగీతం పెద్దపల్లి రోహిత్ అందించగా, హైమత్ మొహమ్మద్, సాయి చరణ్ భాస్కరుని, అరుణ్ కౌండిన్య ఆలపించారు. శక్తి గ్రఫిస్టే క్రియేట్ చేసిన లిరికల్ వీడియో కూడా ఆకట్టుకునే యానిమేషన్ తో, ఆసక్తికరమైన మేకింగ్ వీడియో తో రూపొందించారు. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కిన 'డిటెక్టివ్ తీక్షణ' ను కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళం, బెంగాలీ, ఒరియా, వంటి ఏడు భాషల్లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు:ప్రియాంక ఉపేంద్ర, అవినాష్, మంజునాథ హెగ్డే, ముని చరణ్, విజయ్ సూర్య, సిద్లింగు శ్రీధర్.

# విజయ్ దేవరకొండ జోడీగా..

సినిమాలకు సంబంధించి కథానాయికలు చివరి నిమిషంలో మారిపోవడం ఇండస్ట్రీలో చాలా సహజమైన విషయమే. డేట్స్ సమస్యల వల్లే ఇలాంటి ఇబ్బందులు వస్తుంటాయి. తొలుత ప్రకటించిన నాయిక స్థానంలో మరొకరు వచ్చి చేరడం ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్నది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం నుంచి కథానాయిక శ్రీలీల తప్పుకునే ఛాన్స్ ఉందని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో రష్మిక మందన్నను హీరోయిన్‌గా తీసుకోబోతున్నారని తెలిసింది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ విషయంలో మరో నాయిక సాక్షి వైద్య పేరు కూడా వినిపిస్తున్నది. ఏజెంట్, గాండీవధారి అర్జున చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు చేరువైందీ భామ. విజయ్‌దేవరకొండగౌతమ్ తిన్ననూరి చిత్రంలో సాక్షి వైద్యను కథానాయికగా ఖరారు చేసే ఛాన్స్ ఉందని వార్తలొస్తున్నాయి. అయితే ఇవన్నీ కేవలం పుకార్లు మాత్రమేనని, చిత్ర నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వస్తేనే నిజానిజాలేమిటో తెలుస్తున్నాయని అంటున్నారు.







# 'టెనెంట్' టైటిల్ గ్లింప్స్ విడుదల

కమెడియన్గా, నటుడిగా అందివచ్చిన అవకాశాలతో.. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపును, ఇమేజ్ను సొంతం చేసుకున్న నటుడు సత్యం రాజేష్. ఇప్పుడాయన హీరోగా నటించిన 'మా ఊరి పొలిమేర 2' చిత్రం ఈ నవంబర్ 3న గ్రాండ్గా విడుదల కాబోతుండగా.. తాజాగా ఆయన నటించిన మరో చిత్రం 'టెనెంట్' టైటిల్ గ్లింప్స్ను మేకర్స్ లాంచ్ చేశారు. మహాతేజ క్రియేషన్స్ బ్యానర్పై రూపుదిద్దుకుంటోన్న ఈ 'టెనెంట్' చిత్రం మన చుట్టూ జరిగే సంఘటనలకి దగ్గరగా ఉండే ఒక సింపుల్ ఫ్యామిలీ ఎమోషనల్ మర్డర్ మిస్టరీ కథ. ముఖ్యంగా ఆడవాళ్లు తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది. 'అద్భుతం' చిత్రాన్ని నిర్మించిన మొగుళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించగా.. 'ఇప్పుడు కాక ఇంకెప్పుడు' చిత్రానికి దర్శకత్వం వహించిన వై. యుగంధర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ.. స్క్రీన్ప్లే, సంభాషణల్ని కూడా అందించారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలను మేకర్స్ తెలియజేయనున్నారు. సత్యం రాజేష్, మేఘా చౌదరి, చందన పయ్యావుల, భరత్ కాంత్, తేజ్ దిలీప్, ఆడుకాలం నరేన్, ఎస్తేర్ నొరోన్హ, ధనా బాల, చందు, అనురాగ్, రమ్య పొందూరి, మేగ్న తదితరులు నటించిన 'టెనెంట్' చిత్రానికి మ్యూజిక్ కంపోజర్, లిరిసిస్ట్: సాహిత్య సాగర్,

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com